మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థ

పంచాయితీ రాజ్ వ్యవస్థను 1960-1980 మధ్య మూడు భాగాలుగా విభజించవచ్చు...

1. 1960-1977 వరకు పంచాయితీ రాజ్ వ్యవస్థ
2. అశోక్‌మెహతా కమిటీ సిఫారస్సులు (1977-78)
3. 1978-1990 సంవత్సరాల మధ్య పంచాయితీ రాజ్ వ్యవస్థ

1.1960-1977 కాలం

ఈ కాలంలో పంచాయిత్ రాజ్ వ్యవస్థను పటిష్టం చేయడానికి కొన్ని కమిటీలు ఏర్పడ్డాయి. ఆ కమిటీలు, వాటి అధ్యక్షులు..

2. అశోక్‌మెహతా కమిటీ (1977-78)

పంచాయితీ రాజ్ వ్యవస్థను అభివృద్ధి పరచడానికి ఈ కమిటీ ఏర్పడింది

- జనతా ప్రభుత్వం డిసెంబర్ 1977న ఈ కమిటీని నియమించింది
- కమిటీకి అధ్యక్షుడు అశోక్‌మెహతా, 30 మంది సభ్యులు
- నివేదికను 132 సిఫార్సులతో ఆగస్టు, 1978న కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు

సిఫార్సులు

- రెండంచెల పద్ధతిని ఏర్పాటు చేయాలి. మండల స్థాయిలో మండల పంచాయితీ, జిల్లాస్థాయిలో జిల్లా పంచాయితీలను ఏర్పాటు చేయాలి
- జిల్లాను మొట్టమొదటి ప్రాతిపదికగా తీసుకోవాలి
- జిల్లా పంచాయితీ, పంచాయితీ వ్యవస్థలో కార్యనిర్వాహక సంస్థగా ఉండాలి
- రాజకీయ పార్టీలలో అధికారులు పాల్గొనవచ్చు
- పంచాయితీ సంస్థలలో ఆడిట్ తప్పనిసరి
- ప్రభుత్వం పంచాయితీ రాజ్ సంస్థలను రద్దు చేయరాదు
- న్యాయ పంచాయితీలను పంచాయితీ రాజ్ సంస్థల నుంచి వేరు చేయాలి
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పంచాయితీ రాజ్ ఎన్నికలను నిర్వహించాలి
- అభివృద్ధి కార్యక్రమాలను, విధులను జిల్లా పంచాయితీకి బదిలీ చేయాలి
- స్వచ్ఛంద సేవాసంస్థలు ప్రజలను చైతన్యపరచడంలో తగు పాత్రను పోషించాలి
- పంచాయితీ రాజ్ వ్యవస్థలను మెరుగుపరచడానికి రాష్ట్రంలో మంత్రిని నియమించాలి
- జనాభా ప్రాతిపదికన పంచాయితీ వ్యవస్థలలో షెడ్యూల్డ్ కులాలు, తరగతులకు సీట్లు కేటాయించాలి
- జనతా ప్రభుత్వం పడిపోవడం, కాలయాపన తదితర కారణాల వల్ల ఈ కమిటీ సిఫార్సులు అమలుపరచలేదు.

ప్రాక్టీస్ ప్రశ్నలు..

1. న్యాయ పంచాయితీల అధ్యయన కమిటీకి అధ్యక్షుడు?
   ఎ) జి.ఆర్. రాజగోపాల్ బి) సి. రామగోపాల్
   సి) డి. హరగోపాల్ డి) దయా చౌబె
2. పంచాయిత్ రాజ్ శిక్షణ కేంద్రాల కమిటీ ఏ సంవత్సరంలో ఏర్పడింది?
   ఎ) 1967 బి) 1966 సి) 1968 డి) 1969
3. కమ్యూనిటీ డెవలప్‌మెంట్, పంచాయిత్ రాజ్ కమిటీకి అధ్యక్షురాలు?
   ఎ) సంతానం బి) మిశ్రా
   సి) దయా చౌబె డి) ఖన్నా
4. 64వ సవరణ బిల్లును లోక్‌సభ ఎప్పుడు ఆమోదించింది?
   ఎ) సెప్టెంబర్, 1989 బి) ఆగస్టు, 1989
   సి) సెప్టెంబర్ 1988 డి) ఆగస్టు 1988
5. సరైన సమాధానాన్ని గుర్తించండి?
   ఎ) సి.నర్సింహం కమిటీ అధికారులకు పాలనలో తగిన పాత్ర కల్పించాలి
   బి) విఠల్‌రావు కమిటీ మండల స్థాయికి ప్రాముఖ్యత కల్పించింది
   సి) ఆంధ్రప్రదేశ్ మొట్టమొదట మూడంచెల పద్ధతిని మెదక్‌లో ఏర్పాటు చేశారు
   డి) పంచాయితీరాజ్ వ్యవస్థను అశోక్‌మెహతా కమిటీ పునరుద్ధరించింది
6. రాజకీయపార్టీల సమవేశాల్లో అధికారులు పాల్గొనవచ్చని ఈ కమిటీ సిఫారస్సు చేసింది?
   ఎ) సింఘ్వీ కమిటీ బి) రావు కమిటీ
   సి) మిశ్రా కమిటీ డి)అశోక్‌మెహతా కమిటీ
7. కింది వాటిలో జి.వి.కె. రావు ప్రతిపాదించిన సిఫార్సు కానిది?
   ఎ) జిల్లా స్థాయికి ప్రాముఖ్యత
   బి) జిల్లా అభివృద్ధి అధికారి పోస్టును ఏర్పాటు చేయాలి
   సి) ఎన్నికలు క్రమంగా జరపడం
   డి) రెండంచెల పద్ధతిని ఏర్పాటు చేయడం
8. పంచాయితీ సంస్థలను రాజ్యాంగ బద్ధంగా చేయాలని సూచించిన కమిటీ?
   ఎ) జి.వి.కె. రావు కమిటీ

బి) పి.వి. నర్సింహారావు కమిటీ

సి) ఎల్.కె. సింఘ్వీ కమిటీ

డి) వి.పి. సింగ్ కమిటీ

9.74వ సవరణ బిల్లును ఎవరి కాలంలో ప్రవేశపెట్టారు?

ఎ) వి.పి. సింగ్ బి) నర్సింహారావు

సి) రాజీవ్‌గాంధీ డి) వాజ్‌పేయి

జవాబులు	1	2	3	4	5	6	7	8	9
	A	B	C	B	B	D	D	C	A

ఆంధ్రప్రదేశ్‌లో కమిటీలు – పంచాయిత్ రాజ్ వ్యవస్థలు		
కమిటీ	సిఫార్సు	సంవత్సరం
ఎం.పి. పాయ్ కమిటీ	బ్లాకు స్థాయిని తగ్గించాలి	1965
రామచంద్రారెడ్డి	ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలి	1965
ఎం.టి. రాజు కమిటీ	రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ	1968
జె. వెంగళరావు కమిటీ	జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్‌కు ముఖ్య కార్యనిర్వాహకుడిగా ఉండాలి	1969
సి. నర్సింహం కమిటీ	పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు పంచాయితీరాజ్ సంస్థలకు దూరంగా ఉండాలి	1969
సి. నర్సింహం కమిటీ	మహారాష్ట్ర పద్ధతిని పాటించాలి	1981
విఠలరావు కమిటీ	మండల్ ప్రజాపరిషత్‌ను నెలకొల్పాలి	1993

కమిటీ	సంవత్సరం	అధ్యక్షుడు
పంచాయిత్ గణాంకాల కమిటీ	1960	వి.ఆర్. రావు
పంచాయిత్‌లు, పరపతుల గ్రూపుల పనితీరు కమిటీ	1961	ఎస్.డి. మిశ్రా
పంచాయిత్ రాజ్ పాలన స్టడీ టీం	1961	వి. ఈశ్వరన్
న్యాయ పంచాయిత్‌ల స్టడీ టీం	1962	జి.ఆర్. గోపాల్
పంచాయిత్ రాజ్ వ్యవస్థలలో బడ్జెట్, అకౌంటింగ్ విధాన స్టడీ గ్రూప్	1963	రామకృష్ణయ్య
పంచాయిత్ రాజ్ ఆర్థిక స్టడీ టీం	1963	కె. సంతానం
పంచాయిత్ రాజ్ ఎన్నికల కమిటీ	1965	కె. సంతానం
పంచాయిత్ రాజ్ వ్యవస్థలపై ఆడిట్, అకౌంట్స్ స్టడీ టీం	1965	ఆర్.కె. ఖన్నా
పంచాయిత్ రాజ్ శిక్షణ కేంద్రాలు	1966	జి. రామచంద్ర
భూ సంస్కరణలను అమలు చేయడంలో సమాజ వికాస్ ఏజెన్సీలు పంచాయిత్ రాజ్ వ్యవస్థల అధ్యయన కమిటీ	1969	వి. రామనాధన్
సమాజ వికాస్, పంచాయిత్ రాజ్‌లపై 5వ పంచవర్ష ప్రణాళిక వర్కింగ్ గ్రూప్ కమిటీ	1972	ఎన్.రామచంద్రయ్య
సమాజ్ వికాస ప్రయోగం, పంచాయితీ రాజ్	1976	దయాచౌబె

1978 నుంచి 1990 వరకు పంచాయితీ రాజ్ వ్యవస్థ

పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్టం చేయడానికి ఈ కాలంలో జి.వి.కె. రావు కమిటీ, ఎల్.కె.సింఘ్వీ కమిటీలను ఏర్పాటు చేశారు. 64వ సవరణ బిల్లు, వి.పి.సింగ్, పి.వి.నరసింహారావు ప్రభుత్వాలు పంచాయితీ రాజ్ వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి సమావేశాలు నిర్వహించాయి.

జి.వి.కె. రావు కమిటీ: గ్రామాభివృద్ధిని పెంపొందించడానికి, పేదరికాన్ని నిర్మూలించడానికి జి.వి. కె.రావు కమిటీని ఏర్పాటు చేశారు. 1985లో ప్లానింగ్ కమిషన్, జి.వి.కె రావును ఈ కమిటీకి అధ్యక్షుడిగా నియమించింది.

సిఫార్సులు

- జిల్లా స్థాయి వ్యవస్థకు ప్రాధాన్యం కల్పించాలి
- పంచాయితీ రాజ్ వ్యవస్థలోని జిల్లా పరిషత్, గ్రామ పంచాయితీ వ్యవస్థలకు గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలలో, ప్రణాళికల అమలు, నిర్వహణలో తగిన అధికారాలు కల్పించాలి
- అధికార వికేంద్రీకరణ కోసం కొన్ని ప్రణాళిక విధులను జిల్లా స్థాయి ప్రణాళిక విభాగాలకు బదిలీ చేయాలి
- జిల్లా అభివృద్ధి అధికారి పోస్టును ఏర్పాటు చేయాలి
- పంచాయితీ రాజ్ వ్యవస్థలో క్రమం తప్పకుండా ఎన్నికలు జరపాలి

ఎల్.కె. సింఘ్వీ కమిటీ (1986)

రాజీవ్‌గాంధీ ప్రభుత్వ కాలంలో పంచాయితీ వ్యవస్థను పునరుద్ధరించాలనే ఉద్దేశంతో 1986లో సింఘ్వీ కమిటీ ఏర్పాటైంది. ఎల్. ఎం. సింఘ్వీ ఈ కమిటీకి అధ్యక్షుడు.

సిఫార్సులు

- పంచాయితీ రాజ్ సంస్థలు రాజ్యాంగ బద్ధంగా ఉండాలి
- న్యాయ పంచాయితీలను ఏర్పాటు చేయాలి
- గ్రామాలను పునరుద్ధరించాలి
- గ్రామ పంచాయితీలకు ఆర్థిక వనరులను కేటాయించాలి
- జ్యుడీషియల్ ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేయాలి

64వ సవరణ బిల్లు (1989)

- సింఘ్వీ సిఫార్సుల ఆధారంగా రాజీవ్‌గాంధీ ప్రభుత్వం 1989 జూలైలో పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టింది
- లోక్‌సభ 1989 ఆగస్టులో బిల్లును ఆమోదించింది
- రాజ్యసభ ఆమోదం పొందలేదు

వి.పి. సింగ్ ప్రభుత్వం (1990)

- 1990 జూన్‌లో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రుల సమావేశంలో పంచాయితీ రాజ్ బిల్లును ప్రవేశపెట్టడానికి ఆమోదించారు
- లోక్‌సభలో 1990 సెప్టెంబర్‌లో 74వ సవరణ బిల్లును ప్రవేశ పెట్టారు
- నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం పడిపోవడం, కాలయాపన వల్ల బిల్లు ఆమోదం పొందలేదు.

పి.వి. నరసింహారావు ప్రభుత్వం (1992)

- ప్రధానమంత్రి నరసింహారావు 1991 సెప్టెంబర్‌లో లోక్‌సభలో 72వ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు
- లోక్‌సభ ఆ బిల్లును 1992, డిసెంబర్ 22న ఆమోదించింది
- రాజ్యసభ కూడా ఆ బిల్లును 1992, డిసెంబర్ 23న ఆమోదించింది
- 17 రాష్ట్రాలు కూడా బిల్లును ఆమోదించాయి
- రాష్ట్రపతి 1993, ఏప్రిల్ 20న ఆమోదముద్ర వేశారు
- 73వ సవరణ బిల్లుగా 1993, 24 ఏప్రిల్‌న అమలులోకి వచ్చింది

ప్రాక్టీస్ ప్రశ్నలు..

1. 73వ సవరణకు రాష్ట్రపతి ఎప్పుడు ఆమోద ముద్ర వేశారు?

ఎ) 22 ఏప్రిల్ 1993 బి) 20 ఏప్రిల్ 1993
సి) 23 ఏప్రిల్ 1993 డి) 24 ఏప్రిల్ 1993

2. జతపరచండి?

ఎ. పంచాయితీ గణాంకాల కమిటీ	1. 1965-66
బి. పంచాయత్ రాజ్ ఎన్నికల కమిటీ	2. 1960
సి. పంచాయత్ రాజ్ ఆర్థిక అధ్యయన కమిటీ	3. 1961
డి.పంచాయత్ రాజ్ పాలన అధ్యయన కమిటీ	4. 1963

	ఎ	బి	సి	డి
ఎ)	4	3	1	2
బి)	3	4	2	1
సి)	1	2	3	4
డి)	2	1	4	3

3. అశోక్‌మెహతా కమిటీ ముఖ్యమైన సిఫార్సు?

ఎ) న్యాయ పంచాయత్‌లను పంచాయితీరాజ్ సంస్థల నుంచి వేరు చేయాలి
బి) గ్రామస్థాయిని ప్రాతిపదికగా తీసుకోవాలి
సి) షెడ్యూల్డ్ కులాలు, తరగతులకు కొంత శాతం సీట్లను కేటాయించాలి

డి) గ్రామ పంచాయితీలకు ప్రణాళికలలో స్థానం కల్పించాలి

4. జ్యుడీషియల్ ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసిన కమిటీ?

ఎ) కె. సంతానం బి) ఎ.ఆర్. రావు

సి) ఎల్.కె. సింఘ్వీ డి) వి.పి. సింగ్

5. పంచాయితీ సమితులు ఏర్పాటు చేయడానికి కావలసిన జనాభా?

ఎ) 10,000 నుంచి 15,000 వరకు

బి) 5,000 నుంచి 10,000 వరకు

సి) 15,000 నుంచి 20,000 వరకు

డి) 20,000 నుంచి 30,000 వరకు

జవాబులు	1	2	3	4	5
	B	D	A	C	C